● మినీకథ

# అసలు కథ

కథల కనకారావు గారి దగ్గరకి ఓ సాయంత్రం నేనూ, మా ఆవిడా వెళ్ళాల్సొచ్చింది. కారణం మరేమీ లేదు, ఆంధ్రజ్యోతి వారి కొత్త కథకుల నుండి రచనల కోసం ఆహ్వాన ప్రకటనే.

కథలు మాత్రం ఎపుడూ రాయని, కథలకు ప్లాట్లు అందించే కనకారావు గారింటికి నాబోటి రాయడం రాని, రాయాలనే ఉత్సాహం మాత్రం అధికంగా ఉండే వాళ్ళం వెడుతుంటాం. ఆయన పాపం తన యథాశక్తి మాకు ముడిసరుకు అందిస్తుంటారు.

ఏమాట కామాట చెప్పకోవాలి. ఆయనవన్నీ విశాల దృక్పథాలే. దాంతో పాటు విశాల హృదయాలు. అంతెందుకులెండి అన్నీ ఆయనకి విశాలంగా ఉంటాయి. ఇల్లూ, ఒళ్ళూ, ఆయన పొట్ట గుండెల వరకు, నవ్వకుండానే నోరు, చెవుల వరకు, పై పలువరస కింద పెదవిని దాటి వుంటాయి. కనుగుడ్లు కనురెప్పల మధ్య ఇమడలేక సదా సతమతమవుతుంటాయి.

మేం వెళ్ళిన విషయం చెప్పగానే తడుముకోకుండా సోఫాలో జార్లగిలపడి, సమాజంలో అన్యాయాలు, అసమానతలు, హెచ్చుతగ్గులు, బీదా గొప్ప వ్యత్యాసాలు మరెన్నో అవకతవకలు గురించి కొన్ని విషయాలు కళ్లు మూసుకుని కాసేపు కళ్ళు తెరిచి, పొట్ట ఊపుకుంటూ చెప్తూ వున్నారు. నేను, మా ఆవిడా శ్రోతలమయ్యాము.

ఖరీదైన, విశాలమైన, చల్లటి ఆ గదిలో వీటన్నిటికి అతీతంగా చిన్న మెత్తటి తెల్లగుడ్డతో అదిలోని అ(బ)ద్దాల 'షో' కేసుల్ని తుడుస్తూ, మధ్య మధ్యలో మమ్మల్ని గమనిస్తూ వున్నది. చాలీచాలని చొక్కాలాంటి గౌను, దాని ముఖమంతా కళ్ళే అన్నట్టుగా చక్రాల్లాంటి కళ్లు, పుల్లల్లాంటి చేతులు, ఆ పుల్లలకి 'వెలి'సిన రబ్బరు గాజులు. దాన్ని చూస్తుంటే మన(కు)సు అనేది వుంటే అది కన్నీళ్ళు కార్చేలా, బేలగా, దీనంగా, హీనంగా వుందండి ఆ పిల్ల. అంతట్లోనే పిడుగు చప్పుడులాగా కనకారావు గారి భార్య ఆ పిల్లని పిల్చిందండి బాత్రూంలు శుభ్రం చేయమని. అది వెళ్ళిన పది నిమిషాలకి కనకారావు గారి భార్య వచ్చి మాతో కలిసింది. ఆ సమయానికి కనకారావుగారు 'చైల్డ్ లేబర్' గురించి మాట్లాడుతున్నారు, కళ్ళు సగం తెరచి ఓ పక్క నుండి కనకారావు గారి అర్థాంగి ఆ పిల్ల, అదేనండి పనిపిల్ల తొమ్మిదేళ్ళ చిగురుకొమ్మ, లేలేత రెమ్మ, తనని, తన భర్తని ఉదయాన్నే లేవకుండా చెప్పిన పని చకచకా చేయకుండా ఎలా తిప్పలు పెడుతున్నదో, వాళ్ళు కాబట్టి దాన్ని ఇంట్లో వుంచి ఆదరిస్తున్నారో పురాణం విప్పింది.

ఒకేసారి రేడియోలో నుండి రెండు స్టేషన్లు వింటున్నట్లయింది మా పరిస్థితి.

అపుడు దొరికిందండి, నా మనసులో కథకి కొస దొరికిందండి.

ఆ పిల్లండి, మీ ఇంట్లోనో, మా ఇంట్లోనో పుట్టి వుంటే నాల్గో క్లాసు చదువుతూ 'లేడి'లా గెంతుతూ వుంటుందండి.

కనకారావు దంపతులు తింటున్న, ఖర్చు పెడుతున్న దాంట్లో 'శతపహ్రసం' వంతు ఆ చిట్టితల్లికి పెడితే అది ఆరోగ్యంగా విరబూసిన మందారంలా వుంటుందండి.

కానండి

అది ఇపుడు నించోపెట్టి గౌను తొడిగిన నల్ల గండుచీమలా వుందండి. ఏంటండి అర్థం అవలేదా? మళ్ళీ రాయాలా? మళ్లీ చెప్పాలా?

అది ఇపుడు నించోబెట్టి గౌను తొడిగిన నల్ల గండుచీమలా వుందండి.

అయ్యో అదండీ నా కథ.

—రత్నారాగతి

### బుద్ధితక్కువనాదే

అమితాబ్ అనుకున్నంత పెద్దమనిషికాదు. అంటూ రాకేష్ రోషన్ నిప్పులుకక్కాడు. ఆయన కోసం తయారుచేసిన స్క్రిప్టును 8 నెలలు నాన్పడంతో జాకీ ష్రాఫ్‌తో ఆ సిన్మాతీశా. అట్టర్ ఫ్లాప్ అయింది (కింగ్ అంకుల్). బుద్ధి తక్కువనాదే. వొక హీరో దుస్తులు మరొకరికి చాలనట్టే స్క్రిప్టులు సిన్మాలుకూడా! అమితాబ్‌తో పెట్టుకోవడం అనవసరం అన్నాడు.

RBI CERTIFIED

CRISIL RATING FA

**21.34%* for 366 days and Double Your Money in 3½ Years**

* Interest @ 19.5% p.a. compounded monthly in Cumulative Scheme

**Attractive Returns on other fixed deposit schemes too.**

**DSJ FINANCE**
CORPORATION LIMITED

**Registered Office** : 1301, Arcadia, Nariman Point, Mumbai - 400 021. Tel.: 022-2837401 Fax : 022-2837409

**Fixed Deposit Division : Hyderabad - Contact - Krishnamohan/Suresh :** Unit 11, 2nd Floor, Topaz Bldg, Panjagutta, Hyderabad - 500 082. Tel. No. (040)-316620, 314578, Fax : (040) 310109

**Mumbai - Contact Pankaj / Jude / Veneet :** Tel.: 022-2691736, 2642120
**Chennai - Contact - Venkateshwaran :** Tel.: (044) 8234391

STATUTORY INFORMATION : The Company is registered with the Reserve Bank of India and thereby is permitted to avail of certain relaxations in regard to the deposit taking activities. It must however be distinctly understood that in registering the company and thereby allowing the company such relaxations, the Reserve Bank of India does not undertake any responsibility for the financial soundness of the company or for the correctness of any of the statements or the representations made or opinion expressed by the company and for repayment of deposits/discharge of liabilities by the company.

In continuation of the ad published in the Free Press Journal and Nava Shakti On 31.12.96.